**తేదీ:14/05/2018**

**<u>ది మెహ్ సాన అర్బస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్,మెహ్ సాన (గుజరాత్),పై జరిమానా విధింపు.</u>**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం,1949 సెక్షన్ 47A(1) (c) రెడ్ విత్ సెక్షన్ 46 (4) **(కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, భారతీయరిజర్వ్ బ్యాంక్ తమకు దఖలుపరచబడిన ఆధికారాలతో**మెహ్ సాన అర్బన్ **కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్**,మెహ్ సాన,**గుజరాత్,పై** ₹1.00 కోటి (ఒక కోటి రూపాయలు) నగదు జరిమానా విధించింది. డైరెక్టర్స్ మరియు వారి బంధువులకు అడ్వాన్సులు జారీచేయడం, 'మీ వినియోగదారుని తెలుసుకోండి (కే.వై.సి)'/అక్రమ నగదు చలామణి (యాంటి-మనీ లాండరింగ్ - ఏ.యమ్.యల్)' నియమాలు, గ్రూప్ ఎక్స్పోజరు నియమాలు, మొదలగువాటికి సంబంధించిపైన పేర్కొన్న చట్టం క్రింద అర్బన్ **కో-ఆపరేటివ్** బ్యాంకులకు రిజర్వు బ్యాంకు జారీ చేసిన ఆదేశాలు/సూచనలు మరియు నిబంధనలను బ్యాంక్ ఉల్లంఘించినందులకు, ఈ జరిమానా విధించడం జరిగింది.

2. రిజర్వు బ్యాంక్ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు బ్యాంకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినది. ఈ సందర్భంగా నిజానిజాలు, బ్యాంక్ ఇచ్చిన సమాధానం మరియు మౌఖిక విచారణ లో సమర్పించిన వినతులను పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వు బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

అజిత్ ప్రసాద్

పత్రికా ప్రకటన: 2017-2018/2983

అసిస్టెంట్ అడ్వైజర్